క్లుప్తంగా

నాడు-నేడు పనులు పరిశీలన



పనులను పరిశీలిస్తున్న ఆనందరావు

కోటబొమ్మాళి: కోటబొమ్మాళి బాలికల హైస్కూల్‌లో మనబడి నాడు-నేడు పథకం రెండో విడతలో భాగంగా రూ. 30 లక్షలతో జరుగుతున్న అభివృద్ధి పనులను సర్వశిక్షా ఏఈ ఆనందరావు గురువారం పరిశీలించారు. వంటగది, మరుగుదొడ్ల నిర్మాణ పనులను వేగ వంతం చేయాలని హెచ్‌ఎం రమాదేవి, పాఠ శాల కమిటీ చైర్మన్ గోవిందరావు పండాను సూచించారు.

యోగాతో మానసిక ఉల్లాసం



లింగరాజును సన్మానిస్తున్న దృశ్యం

టెక్కలి: యోగాతో మానసిక ఉల్లాసం పొందవ చ్చునని లైఫ్ ఎక్సలరేషన్ యోగా స్కూల్‌కు చెందిన గురువు లింగరాజు అన్నారు. యోగా, మెడిటేషన్‌పై స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు గురువారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి స్థాయి నుంచి ప్రతిఒక్కరూ యోగా, ధ్యానం చేయడం వల్ల ఒత్తిడి జయించి అనుకున్న లక్ష్యాలను సాధిస్తారన్నారు. అనంతరం పలు వురు విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా యోగా గురువు లింగరాజును కళాశాల ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ, ఉపా ధ్యాయ సిబ్బంది సన్మానించారు. కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ బి.సతీష్‌కుమార్, అధ్యాప కులు ఎ.రామారావు, కసవయ్య, బి.సత్యన్నా రాయణ పాల్గొన్నారు.

ఘనంగా గోస్వామి జయంతి వేడుకలు



తులసీదాస్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విద్యార్థులు

కంచిలి: కవి, రచయిత గోస్వామి తులసీదాస్ జయంతి వేడుకలను బూరగాం జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహిం చారు. ఆరో తరగతి హిందీ పాఠ్యపుస్తకంలో ఉన్న తులసీదాస్ చిత్రపటానికి విద్యార్థులు పూలను అలంకరించి నివాళులర్పించారు. గోస్వామి 1532 నుంచి 1623 మధ్య కాలంలో జీవించారని, రాష్ట్ర కవిగా మంచి పేరు సంపా దించారని హిందీ ఉపాధ్యాయుడు నిరంజన్ ఖడంగా విద్యార్థులకు వివరించారు. ఉత్తరప్ర దేశ్ రాష్ట్రంలోని రాజాపూర్ గ్రామంలో జన్మిం చిన ఈయన 12 ముఖ్యగ్రంథాలను రాశారని, హిందీలో ఉత్తమ కవులతో ఒకరిగా నిలిచారని గుర్తు చేశారు.

ఐద్వా మహాసభలను విజయవంతం చేయాలి



ప్రచారం చేస్తున్న మహిళలు

పలాస: అఖిల భారత ప్రగతిశీల మహిళా సం ఘం (ఐద్వా) తొమ్మిదో జాతీయ మహాసభ లను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా నాయకురాలు సుందరమ్మ కోరారు. ఈ మేరకు పలాస సూదికొండకాలనీలో గురు వారం ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి కరప త్రాలను పంపిణీ చేశారు. అలాగే సభ్య త్వాలను చేర్పించారు. కార్యక్రమంలో తుల సమ్మ, ఈశ్వరమ్మ, వరలక్ష్మి, నీలమ్మ, జోగేశ్వరితో పాటు సీపీఐ ఎంఎల్ లిబరేషన్ నాయకులు మద్దిల రామారావు, సిమ్మయ్య పాల్గొన్నారు.

పరిపాలనాధికారిగా రుష్యేశ్వరరావు



బాధ్యతలు స్వీకరించిన రుష్యేశ్వరరావు

మందస: మందస మండల పరిషత్ కార్యాలయంలో పరిపాలనాధికారిగా బూరగాన రుష్యేశ్వరరావు గురువారం బాధ్యతలు చేపట్టారు. శ్రీకాకుళంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తూ ఏవోగా ప్రమోషన్‌పై ఇక్కడకు వచ్చారు. ఎంపీపీ డొక్కరి దానయ్య, ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావు, కార్యాలయ సిబ్బంది ఆయన్ని అభినందించారు.

వజ్రపుకొత్తూరులో కుండపోత

వజ్రపుకొత్తూరు రూరల్: మండల వ్యాప్తంగా గురువారం సాయంత్రం కుండపోత వర్షం కురిసింది. దీంతో రోడ్లు, రహదారులు జలమ యమయ్యాయి. కాగా ఖరీఫ్ సీజన్‌లో రైతులు పండించిన పంటలు కొంతకాలంగా వర్షాలు లేక ఎండిపోయే పరిస్థితికి చేరుకున్న తరుణం లో కురిసిన వర్షంతో రైతులు అనందం వ్యక్తం చేశారు.

గ్రామస్థాయిలోనే ప్రభుత్వ సేవలు



డి.జి.పురంలో సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, చిత్రంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు తదితరులు

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ
- పలు అభివృద్ధి పనులు ప్రారంభం

కంచిలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో గ్రామస్థాయిలోనే అన్ని ప్రభుత్వ సేవలు ప్రజలకు అందుతున్నాయని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. సచివాలయ వ్యవస్థ అందుబాటులోకి వచ్చిన తరువాత గ్రామాల్లోనే కార్యాలయాలన్నీ ఏర్పాటు చేయడంతోపాటు అవసరమైన సిబ్బందిని నియమించి అన్ని రకాల సేవలను అందజేస్తున్నారన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులను ఆమె గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆమె మాట్లాడారు. ఇందులో భాగంగా కొల్లూరులో రూ. 17.5 లక్షలతో నిర్మించిన వెల్‌నెస్ సెంటర్, కె.బి.నాగాంలో రూ. 21.8 లక్షల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం భవనాన్ని, అదే సచివాలయం



మహిళకు బ్రోచర్‌ను అందజేస్తున్న చైర్‌పర్సన్ విజయ

పరిధిలో రూ. 17.5 లక్షల ఉపాధి నిధులతో నిర్మించిన వెల్‌నెస్ కేంద్రం భవనం, డి.జి.పురంలో రూ. 40 లక్షల ఉపాధి నిధులతో నిర్మించిన గ్రామసచివాలయ భవనాన్ని, రైతుభరోసా కేంద్రాన్ని, వెల్‌నెస్ సెంటర్ భవనాలను, అదే సచివాలయం పరిధి రేఖాదేవిపురం గ్రామంలో రూ. పది లక్షలు గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో నిర్మించిన రెండు సిమెంటు రోడ్లను జెడ్పీ చైర్‌పర్సన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ నర్తు రామారావు, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, మండల వైఎస్సార్‌సీపీ నాయకుడు ఇప్పిలి కృష్ణారావు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డు కేశవపాత్రో, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మడి రామదాసు, జేసీఎస్ కన్వీనర్ కె.సురేష్, సర్పంచ్‌లు హరిబంధు జన్ని, హృషికేష్ పాత్రో, పైల గాయత్రి, నాయకులు పైల లక్ష్మీనారాయణ, బాబూరావు పాల్గొన్నారు.

అన్నివర్గాలకు సంక్షేమ ఫలాలు : 'గడప గడపకు మన ప్రభుత్వం'లో జెడ్పీ చైరపర్సన్

కంచిలి: వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అర్హులైన అన్నివర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. కేసరపడ సచివాలయం పరిధి బెల్లుపడ పంచాయతీ బిన్నళకొత్తూరు గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం'కార్యక్రమాన్ని గురువారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను, ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించి బ్రోచర్లను అందజేశారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. గత ప్రభుత్వ పరిపాలనకు.. ప్రస్తుత ప్రభుత్వానికి ఉన్న తేడాను గమనించాలని ప్రజలను కోరారు. అన్ని సంక్షేమ పథకాలు ఎప్పటిలాగే నిరాటంకంగా రావాలంటే మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మడి రామదాసు, స్థానిక సర్పంచ్ అయిధం జయక్రిష్ణ, ఉప సర్పంచ్ దేశెట్టి దాలిబంధు, కప్పల యుగంధర్, కిలుగు రాజు, ప్రకాష్ చంద్ర పండా, రమేష్ గౌడో పాల్గొన్నారు.

జోరు వానలో ఇంటింటికీ..



మహిళకు సంక్షేమాన్ని వివరిస్తున్న దువ్వాడ వాణి

- చాకిపల్లిలో 'గడప గడపకు మన ప్రభుత్వం' నిర్వహించిన సమన్వయకర్త దువ్వాడ వాణి

టెక్కలి: జోరు వానలోనే చాకిపల్లి గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేశారు. నాలుగేళ్లలో చేకూరిన లబ్ధిని వివరించి బ్రోచర్లను అందజేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ఉన్నతమైన ఆలోచనతో గ్రామపాలనకు శ్రీకారం చుట్టారని.. దానికి గ్రామ సచివాలయాలే నిదర్శనమన్నారు. సాంకేతిక రకాల కారణాలతో సంక్షేమ పథకాలు అందుకోలేని వారికి సైతం పథకాలు వర్తించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుదన్నారు. కార్యక్రమంలో చాకిపల్లి, కె.కొత్తూరు, బొప్పాయిపురం సర్పంచ్‌లు వాన తవిటయ్య, మొర్రి శంకర్, జి.మోహన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్‌పర్సన్ సత్తారు సత్యం, ఎంపీటీసీ సభ్యుడు పొందర దేవి శ్రీనివాస్, నాయకులు బి.భాస్కర్, బి.బైరాగి, వి.అప్పన్న, కె.చంటి, చుక్క గున్నమ్మ, డి.ప్రకాశ్, వి.నారాయణ, డి.గణపతి, కె.భారతి, జి.లాల్‌కుమార్, జి.అప్పలరెడ్డి, వి.శ్రీధర్‌రెడ్డి, ఎ.రాహుల్‌కుమార్, బి.రాజేష్, వాణి కుమార్తె డాక్టర్ దువ్వాడ హైందవి పాల్గొన్నారు.

ఐదో వార్డులో 'ఇంటింటికీ పలకరింపు'

కాశీబుగ్గ: మున్సిపాలిటీలోని ఐదో వార్డులో ఇంటింటికీ పలకరింపు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కౌన్సిలర్ కర్రి మాధవరావు ఆధ్వర్యంలో తాళ్లబద్ర, తాళ్లబద్ర కాలనీలో పర్యటించి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.

కార్యక్రమంలో వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు కౌసు నీలకంఠం, నాయకులు రంది రవికుమార్, అజయ్‌కుమార్, మట్టి జీవిత్, శక్తి కో-ఆర్డినేటర్ జ్యోతికుమారి, గృహసారథి లావేటి పరమేశ్వరి, మున్సిపల్ మెప్మా ఆర్పీలు దీపిక, సరోజిని, వలంటీర్లు లావేటి సరస్వతి, కర్రి బాలక్రిష్ణ పాల్గొన్నారు.



సంక్షేమాన్ని అడిగి తెలుసుకుంటున్న కౌన్సిలర్ మాధవరావు

జీవనోపాధులపై సర్కార్ దృష్టి

- మున్సిపల్ చైర్‌పర్సన్ రాజలక్ష్మి

ఇచ్ఛాపురం: ప్రజలు తమ జీవన ఉపాధులను పెంపొందించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తోందని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. పురపాలకసంఘం పరిధి 17వ వార్డు స్టేషన్ రోడ్‌లో మెప్మా ఆధ్వర్యంలో మహిళాసంఘ సభ్యురాలైన పత్రి మోహినితో ఏర్పాటు చేయించిన ఆహా క్యాంటీన్‌ను గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. రద్దీగా ఉండే ప్రదేశాలైన బస్టాండ్, రైల్వేస్టేషన్, ఆస్పత్రులు తదితరచోట్ల ప్రజలకు తక్కువ ధరకు రుచికరమైన ఆహారం అందించడమే ఉద్దేశంగా ఆహా క్యాంటీన్ల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య, మున్సిప్ కమిషనర్ ఎస్.రమేష్, మెప్మా డీఎంసీ ఎల్‌హెచ్ భాస్కరరావు, మెప్మా సీఎంఎం జానకీరామారావు, సీవోలు, ఆర్పీలు పాల్గొన్నారు.



క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న రాజలక్ష్మి

భూముల్ని క్రమబద్ధీకరించాలని వినతి

కవిటి: చండిపురం, ఆర్.భైరిపురం రెవెన్యూ గ్రామాల్లో రైతులకు 1980వ దశకంలో మంజూరు చేసిన పట్టాదారు పాసుపుస్తకాల ప్రాప్తికి భూముల్ని రెవెన్యూ రికార్డుల్లో క్రమబద్ధీకరించాలని ఆయా గ్రామాల రైతులు కోరారు. ఈ మేరకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కడియాల ప్రకాష్ ఆధ్వర్యంలో బాధిత రైతులు తహసీల్దార్ పి.శేఖర్‌ను గురువారం కలిసి తమ సమస్యల్ని నివేదించారు. చండిపురంలో సర్వేనంబర్ 50లో 20 ఎకరాలు భూమి దాదాపుగా 65 మంది రైతులకు దఖలుపరుస్తూ బీడీఆర్ పట్టాలిచ్చి అప్పట్లో 1989లో పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేశారు. అదేవిధంగా ఆర్.భైరిపురం రెవెన్యూలో 143, 169, 170, 171 రెవెన్యూ నంబర్లలో సుమారు 41 ఎకరాల భూమి కూడా ఇదేతరహాలో రైతులకు ప్రభుత్వం అందజేసింది వాటిని కూడా సమగ్ర భూసర్వే ద్వారా క్రమబద్ధీకరించి రెవెన్యూ రికార్డుల ఆధునికీకరణ ప్రక్రియలో రైతులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. రైతులు అప్పలస్వామి, నరసింహమూర్తి, అశోక్, వై.నీలయ్య తదితరులున్నారు.



తహసీల్దార్ శేఖర్‌కు సమస్య వివరిస్తున్న కడియాల ప్రకాష్, రైతులు

విద్యార్థులకు నేత్ర పరీక్షలు

ఇచ్ఛాపురం: పురుషోత్తపురం మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం ఉచితంగా నేత్ర పరీక్షలు చేశారు. డాక్టర్ షీలా 600 మంది విద్యార్థులకు పరీక్షలు చేశారు. సెల్‌ఫోన్, టీవీలకు దూరం ఉండాలని, ఆహారంలో ప్రోటీన్లు, ఆకుకూరలు ఉండేలా చూసుకోవాలని సూచించారు. హెచ్‌ఎం వై.లత, సిబ్బంది దేవరాజు, రాజగోపాల్, ఫాల్గుణ, సత్యవాణి, ఆదిలక్ష్మి, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

రంగోయిలో నేత్ర వైద్య శిబిరం



రోగిని పరీక్షిస్తున్న వైద్యుడు

పలాస: రంగోయి గ్రామంలో వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా గురువారం నేత్ర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పలాస మండల నేత్ర వైద్యులు రోణంకి వెంకటరమణ 25 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ ఎస్.తేజేశ్వరి, ఆశ కార్యకర్తలు రూపావతి, ఎస్.హేమలత పాల్గొన్నారు.

బెంతు ఒరియాలకు కుల ధ్రువీకరణ పత్రాలివ్వాలి



వినతిపత్రం అందజేస్తున్న కౌన్సిలర్ ఆదిరెడ్డి

ఇచ్ఛాపురం: బెంతు ఒరియాలకు కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని 20వార్డు కౌన్సిలర్ తాడి ఆదిరెడ్డి కోరారు. ఈ మేరకు ఇన్‌చార్జి తహసీల్దార్ గురుప్రసాద్‌ని గురువారం కలిసి బెంతు ఒరియాల సమస్యలను వివరించారు. కులధ్రువీకరణ పత్రాలు లేకపోవడంతో యువకులు ఉన్నత చదువులకు అర్హత పొందలేకపోతున్నారన్నారు. న్యాయం చేయాలని వినతి పత్రం ద్వారా కోరారు.

పంటల గణాంకాలను యాప్‌లో అప్‌లోడ్ చేయాలి

కవిటి: ప్రస్తుత ఖరీఫ్ సీజన్ నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన పంటకోత ప్రయోగాల గణాంకాలను వేర్వేరు యాప్‌లలో అప్‌లోడ్ చేయాలని మండల సహాయ గణాంకాధికారి బి.జి. మనోహర్ అన్నారు. డిప్యూటీ తహసీల్దార్ పడాల రామచంద్రరావు అధ్యక్షతన స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం గ్రామరెవెన్యూ అధికారులు, గ్రామసచివాలయ వ్యవసాయ, ఉద్యాన సహాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పంటకోత ప్రయోగాలకు సంబంధించి నూతన మార్గదర్శకాల్ని వివరించారు. ఈ ప్రక్రియ సజావుగా సాగాలంటే పంట ప్రారంభంలో చేసే ఈ-పంట యాప్‌లో పూర్తి వివరాలు సక్రమంగా నమోదు చేయాలని సూచించారు.



మాట్లాడుతున్న మనోహర్

అగ్ని ప్రమాద బాధితులకు వితరణ

కంచిలి: నువాగడ పంచాయతీ పరిధి దొలాయి సాయి గ్రామానికి చెందిన మూడు అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు కంచిలికి చెందిన ఎంపీటీసీ మాజీ సభ్యుడు కొత్తకోట శేఖర్ సాయం అందించారు. బాధిత కుటుంబాలకు గురువారం నిత్యావసర సరకులను, కొంత నగదును అందించారు. ఆయనతోపాటు కొల్లి విశ్వనాథం, మోహనరావు, చిన్నయ్య, ధర్మారావు, ఎస్‌జీఎఫ్ సభ్యుడు మున్నా పాల్గొన్నారు.



అగ్ని బాధితులకు సాయం అందిస్తున్న కొత్తకోట శేఖర్

బదిలీ ఉపాధ్యాయులకు సత్కారం

ఇచ్ఛాపురం రూరల్: లొద్దపుట్టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసి బదిలీ అయిన ఉపాధ్యాయులను పేరెంట్స్ కమిటీ సభ్యులు దుశ్శాలువలతో సత్కరించి గౌరవించింది. సన్మానం పొందినవారిలో పూర్వ హెచ్‌ఎం గొర్లె తిరుమలరావు, ఉపాధ్యాయులు కె.జనార్దనరావు, సబితా కుమారి, ధర్మాసాహూ, జి.ప్రకాశరావు ఉన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి, కామరాజు, లక్ష్మీభాయి, హేమంతరావు, చైర్మన్ సాడి ఊర్వశి పాల్గొన్నారు.

కంచిలి: కొత్తంపురం ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడు కె.షణ్ముఖరావును ఎంఈవోలు సప్పటి శివరాంప్రసాద్, కె.చిట్టిబాబు సత్కరించారు. సహోపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఊరూరా చంద్రయాన్ సంబరం



కాశీబుగ్గ: జయహో చంద్రయాన్ అక్షర క్రమంలో కాశీబుగ్గ మదర్ థెరిసా పాఠశాల విద్యార్థులు



కవిటి ఆదర్శ పాఠశాలలో చిన్నారుల మానవహారం



సోంపేట: ర్యాలీలో సంస్కారభారతి పాఠశాల విద్యార్థులు

ఇస్రో శాస్త్రవేత్తలు సాధించిన ఘన విజయంపై ఊరూరా ఆనందం నెలకుంది. చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతమైన సందర్భంగా పాఠశాలల్లో గురువారం విజయోత్సవాలను జరుపుకున్నారు. విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు జాతీయ జెండాలను పట్టుకుని ర్యాలీలు చేశారు. జయహో ఇస్రో అక్షర క్రమంలో కూర్చొని పిల్లలు సందడి చేశారు. ఐఎఫ్‌పీ బోర్డులను ఏర్పాటు చేసి బుధవారం సాయంత్రం నిర్వహించిన చంద్రయాన్ ప్రయోగాన్ని మరోసారి ఉపాధ్యాయులు విద్యార్థులకు చూపించారు.



కోటబొమ్మాళి ఉన్నత పాఠశాలలో శాస్త్రవేత్తలను అభినందిస్తూ గీతాలాపన చేస్తున్న విద్యార్థులు



సంతబొమ్మాళి: జయహో ఇస్రో అక్షర క్రమంలో దండుగోపాలపురం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు



కవిటి: సంబరాల్లో పెద్ద ఎర్రగోవిందపుట్టుగ పాఠశాల విద్యార్థులు



కంచిలి: కత్తివరం ప్రాథమికోన్నత పాఠశాలలో చంద్రయాన్-3 విజయోత్సవాలు



మందస: హరిపురం-బాలిగాం జంక్షన్‌లో విద్యార్థుల ర్యాలీ



ఇచ్ఛాపురం: మున్సిపల్ బాలికోన్నత పాఠశాలలో చంద్రయాన్-3 ఆకారంలో విద్యార్థులు



సోంపేటలో రోటరీ ఆధ్వర్యంలో ర్యాలీ

సంక్షిప్తంగా..

రిటైర్డ్ ఉపాధ్యాయుడు మృతికి సంతాపం



కృష్ణారావు (ఫైల్)

మందస: మందస పట్టణానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు బొంపాడ కృష్ణారావు (90) అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మరణించారు. ఈయన మృతిపై పలువురు సంతాపం వ్యక్తం చేశారు. ఎంతోమంది మేధావులు, రాజకీయ నాయకులు, అధికారులకు విద్యనేర్పిన ఆయనకు మందస సంస్థానాన్ని పాలించిన జమీందారుల కుటుంబంతో స్నేహ, సంబంధాలు ఉండేవి.

నియోనేటల్ సేవలపై అవగాహన

టెక్కలి: అప్పుడే పుట్టిన పిల్లల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నియోనేటల్ (108) వాహనం సేవలను సద్వినియోగం చేసుకోవాలని కె.కొత్తూరు పీహెచ్‌సీ వైద్యాధికారి ఎస్.గాయత్రి సూచించారు. పీహెచ్‌సీ వద్ద నియోనేటల్ వాహన వైద్య సేవలపై ఆరోగ్య కార్యకర్తలు, ఆశ వర్కర్లకు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత వాసులు ఈ వాహనం సేవలను వినియోగించుకునే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పి.సింహాచలం, శశిభూషణ్ పాల్గొన్నారు.

చిన్నారికి వైద్యానికి సాయం

ఇచ్ఛాపురం రూరల్: కవిటి మండలం ప్రగడపుట్టుగ గ్రామానికి చెందిన చిన్నారి యాండ్రాపు ఆద్య హెచ్‌ఎల్‌హెచ్ అనే వ్యాధితో బాధపడుతూ విశాఖపట్నం మహాత్మాగాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. విషయం తెలుసుకున్న ఈదుపురం జెడ్పీ హైస్కూల్ 1999 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు స్పందించారు. చిన్నారి వైద్యానికి రూ.12,600 సేకరించారు. ఈ మొత్తాన్ని చిన్నారి తండ్రికి గురువారం విశాఖపట్నం వెళ్లి అందజేశారు.

యువత అభివృద్ధికి సహకరించాలి

మందస: రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో అభివృద్ధిని చేస్తోందని, ఈ పనులకు యువత సహకరించాలని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మేజరు పంచాయతీ మందసలో జరుగుతున్న అభివృద్ధి పనులకు సహకరిస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన కార్యదర్శి శానాపతి కిషోర్‌కుమార్ తదితరులను గురువారం పలాసలోని తన క్యాంపు కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా కిషోర్‌కుమార్ తదితరులు 125 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీరాజా శ్రీనివాస స్మారక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు కర్రి గోపాలకృష్ణ, సచివాలయాల కన్వీనర్ చింతాడ గణపతి, దల్లి జానకీరావురెడ్డి, మార్పు కృష్ణమూర్తి ఉన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుల పరామర్శ

కాశీబుగ్గ: మున్సిపాలిటీ రెండో వార్డు నెమలినారాయణపురం ప్రాంతానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు బిరాటి వల్లభరావు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఈ విషయం తెలియడంతో మున్సిపాలిటీ సచివాలయాల కన్వీనర్ బడగల బళ్లయ్య నాయుడు, 31వ వార్డు కౌన్సిలర్ జోగి సతీష్, పార్టీ పట్టణ అధికార ప్రతినిధి, 19వవార్డు కౌన్సిలర్ శిష్టు గోపి తదితరులు గురువారం వల్లభరావును పరామర్శించారు.

విద్యుత్ బిల్లుకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి

కాశీబుగ్గ: విద్యుత్ వినియోగదారులు తమ వ్యక్తిగత విద్యుత్ బిల్లుకు ఆధార్ నంబర్‌ను తప్పనిసరిగా అనుసంధానం చేసుకోవాలని పలాస విద్యుత్‌శాఖ ఏఈ భూషణరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ శాఖ ప్రధాన కార్యాలయం, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పలాస డివిజన్ వారు ఆదేశానుసారం వచ్చిన ఆదేశాల మేరకు పాత, కొత్త మీటర్లు కలిగిన వారంతా తక్షణమే ఆధార్‌తో అనుసంధానం చేసుకోవాలని సూచించారు.

నీటిని వృథా చేయకండి

కాశీబుగ్గ: మంచినీటిని వృథా చేయవద్దని మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్రకుమార్ అన్నారు. మూడోవార్డు జయరామచంద్రపురంలో గురువారం ఆయన పర్యటించి మున్సిపల్ కుళాయిలను పరిశీలించారు. కుళాయిలు పాడైతే మున్సిపల్ నీటి విభాగానికి సమాచారం ఇస్తే బాగు చేస్తారన్నారు. మున్సిపల్ ఏఈ బీర అవినాష్, సిబ్బంది ఉమాశంకర్ ఉన్నారు.

డిగ్రీలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

కాశీబుగ్గ: పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఈనెల 28 నుంచి వచ్చేనెల ఒకటో తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు కళాశాల పని వేళల్లో సంప్రదించాలని సూచించారు.